**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం: విజయవాడ,

తేది : డిసెంబరు 30, 2016.

## మంత్రి గంటా శ్రీనివాసరావుపట్ల ముఖ్యమంత్రి వైఖరి వెల్లడించాలి.

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు బ్యాంకు రుణాలు ఎగవేయడంపై ముఖ్యమంత్రి తన వైఖరి వెల్లడించాలని భారతకమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

మంత్రి గంటా శ్రీనివాసరావు ఇండియన్ బ్యాంకులో సుమారు 200 కోట్లు ఎగ్గొట్టడంతో ఆయన ఆస్తులను జప్తు చేస్తున్నట్టు ఇండియన్ బ్యాంకు ప్రకటించింది. మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న వ్యక్తి బ్యాంకుల రుణాలు ఎగ్గొట్టడం నేరం. నిత్యం పారదర్శకత నిజాయితీ గురించి మాట్లాడే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సాక్షాత్తు తన మంత్రివర్గ సహచరుడు అక్రమాలకు పాల్పడడం ఎటువంటి పారదర్శకతో ముఖ్యమంత్రి వెల్లడించాలి. బ్యాంకులకు ఎగనామం పెట్టే మోసగాళ్ళను మంత్రివర్గంలో తనచుట్టూ పెట్టుకొని నీతివంతమైన పాలన గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా వుంది. రాష్ట్ర ప్రజల సొమ్ము కాజేస్తున్నవారు మంత్రులుగా ఉండడం ఎంతవరకూ సబబు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రతిపక్షాలను విమర్శించడం కాకుండా తన చుట్టూ ఉన్నవారి అరాచక పోకడల గురించి శ్రద్ధ పెట్టడం మంచిది. అక్రమాలకు పాల్పడుతున్న సహచర మంత్రి ఎటువంటి చర్యలు తీసుకుంటారో ముఖ్యమంత్రి ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నాము.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి